# నగరంలో స్కైఫెస్ట్-2015

**హైదరాబాద్, నవంబరు 25:** ఇంటర్నెట్ సేవల కంపెనీ యాక్ట్ ఫైబర్‌నెట్ సౌజన్యంతో నిర్వహించే స్కైఫెస్ట్ 2015కి భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఐదురోజులపాటు భారీ స్థాయిలో ఛారిటీ కార్యక్రమం నిరక్వహించేందుకు స్పర్స్ హోస్పైస్ ప్రకటిరచింది. నగరంలోని గచ్చిబౌళి వద్ద వచ్చేనెల 23నుంచి 27 వరకూ ఈ సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా కమిటీలోగోను మంత్రి కెటిరామారావు, ఐటీశాఖకార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జగదీష్ రామదుగు, ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.ఎం సుబ్రహ్మణ్యం, ట్రస్టీ రామ్ మోహన్‌రావు, రోటరీక్లబ్ ఆఫ్ బంజారా హిల్స్ ప్రతినిధులు మొత్తం హాజరయ్యారు. దేశంలో మొట్టమొదటి అతిపెద్ద కమర్షియల్ హాట్ ఎయిర్ బెలూనింగ్ స్కైవాల్ట్‌ను ఇందుకోసంఎంచుకున్నట్లు ప్రకటించారు. టైటిల్‌స్పాన్సర్‌గా యాక్ట్‌ఫైబర్ నెట్ వ్యవహారిస్తోందన్నారు. ఐదురోజుల షోలో షాపింగ్‌ఫుడ్ వినోదాత్మక కార్యక్రమాలుంటాయని స్పర్స్ హోస్పైస్ ట్రస్టీ వెల్లడించారు. వస్త్రాభరణాలకోసం 300స్టాల్స్ ఏర్పాటుచేశామని, ఈ కార్యక్రమాన్ని తెలంగాణప్రభుత్వం,యాక్ట్ ఫైబర్‌నెట్ ఇతర సంస్థ లసహాకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

